# ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ పోటీలకు ఆహ్వానం

**జిల్లా ఎస్పీ సింధు శర్మ, ఐపీఎస్**

**ఫ్లాగ్ డే సందర్భంగా ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు, వీడియో గ్రాఫర్లకు, ప్రజలకు పోటీలు**

**సంవత్సర కాలంలో పోలీసులు చేసే విధులు వివిధ అంశాలపై పోటీల నిర్వహణ**

**ఆన్లైన్‌లో తమ ఫోటోలను వీడియోలను పొందుపరిచి పోటీలలో పాల్గొనవచ్చు**

**తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో వీడియోగ్రఫీ పోటీలు.**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 20 (వాయిస్ టుడే): పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు వీడియో గ్రాఫర్లకు ఫోటోగ్రఫీ మరియు వీడియోగ్రఫీ పోటీలను రాష్ట్ర మరియు జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా లోని విద్యార్థిని, విద్యార్థులకు, యువతకు, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు, వీడియో గ్రాఫర్లకు పోలీసులు చేసిన సేవలకు సంబంధించిన ఫోటోలు లేదా రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢ నమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు, అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాలలో పోలీసులు చేసిన సేవ, ఇతర పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలపై తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషలలో మూడు నిమిషాలకు ఎక్కువ కాకుండా షార్ట్ వీడియోలను రూపొందించాలని ప్రతిభ కనబరిచిన మొదటి మూడు ఫోటోలను వీడియోలను జిల్లాలో బహుమతి ప్రధానం చేస్తూ రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తామని జిల్లా ఎస్పీ సింధు శర్మ తెలిపారు. ఈ ఫోటోలను, వీడియోలను ఆన్లైన్ ద్వారా https://forms.gle/FkhB8qy9 wypwPVPC8 ఈనెల 26వ తారీకు లోపు సమర్పించాలని తెలిపారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం శ్రమించి అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న పోటీలకు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా జిల్లా ఎస్పీ సింధు శర్మ పేర్కొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు
https://forms.gle/b7bejvzfo6j29Vuz6
ద్వారా నిర్వహించడం జరుగుతుంది

**కేటగిరి 1:** ఇంటర్మీడియట్ విద్యార్థుల సమర్థవంతమైన పోలీసింగ్ కోసం సాంకేతిక పరిజ్ఞాన వినియోగం అంశం పైన

**కేటగిరి 2:** డిగ్రీ పైన చదివిన విద్యార్థులకు సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర అంశం పైన వ్యాసరచన పోటీలు ఉంటాయి. వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు తమ వ్యాస రచనలను అక్టోబర్ 27 వరకు ఆన్లైన్లో సమర్పించవచ్చు. ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు అభ్యర్థులకు జిల్లా ప్రధాన కార్యాలయంలో బహుమతుల ప్రధానం చేసి తదుపరి ఆ ముగ్గురు అభ్యర్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుంది అని తెలిపినారు.



## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**మైనార్టీలను మోసం చేసిన కేసీఆర్‌కు బుద్ధి చెప్పాలి..**

**కాంగ్రెస్ అభ్యర్థి, డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు..**

ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో: నిర్మల్ నియోజకవర్గం బూటకపు మాటలు, అబద్ధపు హామీలతో మైనార్టీలను మోసం చేసిన బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్‌కు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని గుల్జార్ మస్జిద్, చాంద్ మస్జిద్ వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించి మైనార్టీ సోదరులను కలుసుకున్నారు. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు హామీల పథకాలను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిర్మల్ పట్టణంలో హజ్ హౌస్, షాదిఖానా, కమ్యూనిటీ భవనం నిర్మిస్తానని చెప్పిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ముస్లింలను తీవ్రంగా మోసం చేశారని మండిపడ్డారు. మైనార్లకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని ఇచ్చిన హామీని సీఎం కేసీఆర్ విస్మరించారని అన్నారు. ముస్లింలందరూ సత్తా చాటి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్నానని హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

### కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

నిర్మల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. సోన్ మండలం సాకెర గ్రామ ఉప సర్పంచ్ సతీష్, భాగ్యనగర్ మాజీ సర్పంచ్ భోజన్న, టెంబుర్ని గ్రామ బీఆర్ఎస్ నాయకులు నాగేష్, గంగపుత్ర సభ్యులు పెద్ద సాయన్న, శ్యామ్ సుందర్ లు శుక్రవారం కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమం లో నాయకులు ఇంద్రకరణ్ రెడ్డి ,గోవింద్ రెడ్డి సాగర్ రెడ్డి అరుగుల రమణ ,మధుకర్ రెడ్డి ,రాజనరసింహ రెడ్డి, పవన్,సాదాసుదర్శన్,భీమ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు



వాయిస్ టుడే. అక్టోబర్ 20: దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో శ్రీశారదీయ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం అమ్మవారి జన్మ నక్షత్రం మూల నక్షత్రం సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో అధికారులు, కార్యనిర్వహణ అధికారి, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త శరత్ పాఠక్ వైదిక బృందంతో కలిసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అమ్మవారి జన్మ నక్షత్రం పురస్కరించుకొని ఉమ్మడి రాష్ట్రం నుండి కాకుండా పక్క రాష్ట్రాల నుండి సైతం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి క్షేత్రంలో ప్రవహించే పవిత్ర గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా చిన్నారులకు అక్షర శ్రీకర పూజలు అమ్మవారి సన్నిధిలో చేయించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు విస్తృతంగా ఏర్పాట్లు చేశారు.

## పేద ప్రజల అభివృద్ధి కోసం.. కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించండి: పంజాల, పోత్నక్



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పిలుపునిచ్చారు శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ భువనగిరి నియోజవర్గంలో గత 40 సంవత్సరాల చరిత్రను తిరగరాయాలంటే నవంబర్ 30న జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు ఈ 45 రోజులు రాత్రిబవులు కష్టపడి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడతామని అనేక డిక్లరేషన్ ప్రకటించడం జరిగింది. శ్రీమతి సోనియా గాంధీ మహిళల కోసం ప్రత్యేకంగా పథకాలను ప్రవేశం పెట్టడం జరిగింది కాంగ్రెస్ 6 గ్యారంటీల పథకాలను గ్రామ గ్రామాన ప్రతి ఇంటికి తీసుకువెళ్లాలని కోరారు .కాంగ్రెస్ అధిష్టానం కూడా బడుగు బలహీన వర్గాల అభ్యర్థికే భువనగిరి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తదని మేము ఆశిస్తున్నాం, కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎవరికి వచ్చిన అందరం కలిసికట్టుగా పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు ఈరపాక నరసింహ, పడిగెల రేణుక ప్రదీప్, జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు మంగ ప్రవీణ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నచ్చు నాగయ్య, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి చిన్నం శ్రీనివాస్, వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యుగేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు కొల్లూరి రాజు, ఉడుత కార్తీక్, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జిట్టా మల్లారెడ్డి, ఓబిసి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కల్య నాగరాజు, గ్యాస్ చిన్న నిశాంగి కళ్యాణ్, దాసరి మధు, నాకోటి రాము.మాటూరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అలేరు పట్టణంలో బిఆరెస్, బిజెపి పార్టీలకు షాక్ ఇస్తున్న కాంగ్రెస్ పార్టీ



భువనగిరి, (వాయిస్ టుడే ప్రతినిధి):- ఆలేరు పట్టణంలోని ఐదో వార్డు కౌన్సిలర్ బిజెపి పార్టీ కి చెంది న సంఘు బుపాతి, బిఆరెస్ పార్టీ కి చెందిన అధికార ప్రతినిధి ముదిగొండ శ్రీకాంత్, మన్నే సంతోష్, వెంకటేష్, కరుణాకర్‌తో పాటు సుమారు 50మంది టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వీరితో పాటు ఆత్మకూరు మండలం కోరటికల్ గ్రామం నుండి ముదిరిరాజ్ సంఘం అధ్యక్షుడు చామకూర అంజనేయులు,తో పాటు సంఘం సభ్యులు కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు.ఉదయం ప్రచారం నిర్వహిస్తున్న సందర్భంలో యాదగిరిగుట్ట మండలం ధాతర్ పల్లి గ్రామం నుండి సుమారు 63మంది కాంగ్రెస్ లోకి చేరారు.

## భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశా.. మరోసారి అవకాశం ఇవ్వండి అసెంబ్లీకి పంపండి

**భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి**



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- గత రెండు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా గెలిచి భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశానని, భువనగిరి ప్రజలకు తాను ఎంతో రుణపడి ఉన్నానని,జరగనున్న ఎన్నికల్లో మరోసారి భువనగిరి ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపించాలని, భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఓటర్లను కోరారు. బిబినగర్ మండలం మక్తా అనంతారం గ్రామంలో ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వెయ్యాలని ఆయన అభ్యర్థించారు. అనంతారం గ్రామంలో ప్రజలు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కి నీరాజనాలు పలికారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో గ్రామంలో ప్రజలందరు బి ఆర్ ఎస్ పార్టీ వైపే ఉన్నామని గ్రామస్థులు ఎమ్మెల్యే కి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బోనగిరి ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అయ్యాక రాష్ట్రమంతా ఎంతో పురోగాభివృద్ధి చెందిందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నీ కూడా ప్రతి పేదవారికి ఏదో ఒక రూపేనా అందుతున్నాయని,ఇందులో భాగంగా గృహలక్ష్మి పథకం, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు,కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్,వృద్ధాప్య పెన్షన్ విడోలకు పెన్షన్,రైతులకు రైతుబంధు,ఉచిత విద్యుత్ లాంటి పథకాలు అందజేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కె దక్కిందని ఆయన అన్నారు. మూడోసారి తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, మరోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ పదవి స్వీకారం చేసిన అనంతరం తెలంగాణ రాష్ట్ర స్థితిగతులే మారిపోతాయని, రానున్న రోజుల్లో తెలంగాణ దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి అన్నారు.



## బీర్ల ఐలయ్యకు ఊరు ఊరులో ఘనస్వాగతం పలుకుతున్న ప్రజలు

భువనగిరి:- యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలో మొదటి విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా గంధమల్ల గ్రామంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య ప్రచారం జోరుగా కొనసాగుతుంది. తుర్కపల్లి మండలంలో రెండు రోజులపాటు ప్రచారం కొనసాగనుంది. ఈ ప్రచారానికి వచ్చిన బీర్ల ఐలయ్య కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ప్రతి గడప తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందించే ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఇందులో భాగంగా మొదటి రోజు గంధమల్ల, ఇంద్రానగర్ వీరరెడ్డిపల్లి,ఎన్ జి బండల్, కొనాపూర్, ఇబ్రహీంపూర్, దత్తాయిపల్లి, వేల్పుపల్లి, వెంకటపురం, మల్కాపురం,బిల్యతాండ,గ్రామాల్లో కొనసాగుతుంది. యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామం నుండి సుమారు 50మంది కార్యకర్తలు అధికార పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి రావడం సంతోషదాయకమని బీర్ల ఐలయ్య పేర్కొన్నారు చేరారు.




## దుర్గాదేవి నిమజ్జనానికి పగడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**బతుకమ్మ పండుగకు లైటింగ్, సానిటేషన్ పనులు చేపట్టాలి**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాః బి. గోపి**

కరీంనగర్, అక్టోబర్ 20 (వాయిస్ టుడే): దుర్గష్టమిని పురస్కరించుకొని దేవి నవరాత్రుల అనంతరం అమ్మవారి విగ్రహాల నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాః బి. గోపి అన్నారు. శక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో అమ్మవారి విగ్రహాన నిమజ్జనం, బతుకమ్మ, దసరా పండుగ ఏర్పాట్లపై దిశానిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మండపాల్లో ప్రతిష్ఠించిన దుర్గాదేవి విగ్రహాల నిమజ్జనం కొరకు మానకొండూర్, కొత్తపల్లి, చింతకుంట, రేకుర్తి, ఇతర ప్రాంతాలలో ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. చెరువులలో నిమజ్జనం కొరకు అవసరమయ్యే నీటిని నింపాలని, చెరువుల వద్ద క్రెయిన్ లు, లైటింగ్ మరియు సానిటేషన్ పనులు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా బతుకమ్మ పండుగ సందర్భంగా జిల్లాలో మున్సిపల్ కమీషనర్లు ఏర్పాట్లు చేయాలని సూచించారు. లైటింగ్ ను ఏర్పాటు చేయాలని అదే విధంగా బతుకమ్మ నిమజ్జన ప్రాంతాల వద్ద గజఈతగాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాదికారిని ఆదేశించారు. దసర పండుగ సందర్భంగా రావణదహణ కార్యక్రమాలకు ఎన్నికల నియావళి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లాంఘన జరగకుండా కార్యక్రమ నిర్వహకులు ముందస్తు అనుమతిని తీసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో సిపి ఎల్. సుబ్బారాయుడు, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్,లక్ష్మీ కిరణ్, ఇంచార్జీ డిఆర్ఓ పవన్ కుమార్, అడిషనల్ డిసిపి శాంతిభద్రతలు లక్ష్మీనారాయణ, కరీంనగర్ డిపిఓ వీర బుచ్చయ్య, జిల్లా వైద్య అధికారి లలిత దేవి,ఆర్డిఓ కె. మహేశ్వర్, ఎసిపిలు, మున్సిపల్ కమీషనర్లు,ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలి: ఎమ్మెల్యే వనమా

భద్రాద్రి కొత్తగూడెం (వాయిస్ టుడే 20): ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల లోకి తీసుకెళ్లాలి. లక్ష్మీదేవి పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఎన్నికల సన్నాహక సమావేశం. ఈ యొక్క సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, వివిధ కమిటీల చైర్మన్లు, మండల పార్టీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచులు, కోఆప్షన్ సభ్యులు, ఉప సర్పంచులు, డైరెక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బహుజన్ సమాజ్ పార్టీ బహుజనులకు రాజ్యాధికారం అందించే దిశగా అడుగులు వేస్తుంది

**రాష్ట్ర కార్యదర్శి రంగు సంపత్ గౌడ్**

ఇల్లంతకుంట, అక్టోబర్ 20(వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రంగు సంపత్ గౌడ్,బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు అమర్ ఆధ్వర్యంలో మండల కేంద్రము లో నీ వైష్యా భవన్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం రోజున ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మానకొండూరు అసెంబ్లీ ఎన్నికల ఇంఛార్జి రంగు సంపత్ గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ అర్.ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్యమంత్రి రూపొందించిన బహుజన మేనిఫెస్టోని ప్రజలు ఆదరించాలని కోరారు.మిగతా మూడు పార్టీల మేనిఫెస్టో లు రాజ్యాంగ వ్యతరేకంగా ఉన్నాయని అన్నారు.బహుజన్ సమాజ్ పార్టీ బహుజనుల కు రాజ్యాధికారం అందించే దిశగా అడుగులు వేస్తుందని,నవంబర్ రాబోయే ఎన్నికల్లో మానకొండూరు ఎమ్మెల్యే అభ్యర్థి అడ్వకేట్ నిషాని రామచంద్రంని గెలిపించాలని మండల ప్రజలను కోరారు.

ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జి మంద బాలయ్య,జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగుల లింగన్న పటేల్, మానకొండుర్ బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి నిషాని రామచంద్రం,అసెంబ్లీ అధ్యక్షులు బోనగిరి ప్రభాకర్ ,మండల అధ్యక్షుడు అమర్,ప్రధాన కార్యదర్శి రాయినిపట్ల రాజ్ కుమార్,కార్యదర్శి పల్లె మీది శ్రీను,కోశాధికారి జుట్టు విజయ్ కుమార్,సావనపెల్లి రాములు,ఆర్గనైజింగ్ సెక్రటరీ కాసుపాక శ్రీనివాస్,బూత్ అధ్యక్షులు గజ్జెల శశి కుమార్,పశుల శ్రావణ్,దమ్మని హరీష్,అరుణ్,నరేష్,చిట్యాల అశోక్, కాసుపాక మధు,తడ్కపెల్లి శ్రీకాంత్ ముఖ్య కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా సోయా పంట నూర్పిడి పనులు

ముధోల్ , వాయిస్.టుడే. అక్టోబర్ 20: ముధోల్ నియోజకవర్గం వ్యాప్తంగా సోయా పంట నూర్పిడి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వానాకాలంలో రైతులు అధిక విస్తీర్ణంలో సోయా పంటను సాగు చేశారు. గతంలో రైతులు పత్తి పంటను ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసేవారు. పత్తి పంటకు చీడ పీడల బాధ అధికం కావడంతోపాటు దిగుబడి సైతం ఆశించిన స్థాయిలో రాలేదు. దీంతో రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందటంలో భాగంగా సోయా పంటను సాగు చేశారు. పెట్టుబడి తక్కువ గా ఉండడంతోపాటు దిగుబడి సైతం ఆశించిన స్థాయిలో రావడంతో రైతులు సోయా పంట వైపు మొగ్గు చూపారు. నియోజకవర్గ వ్యాప్తంగా హార్వెస్టర్లతో పంట కోత పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రాత్రి సమయాల్లో సైతం యంత్రాల సాయంతో రైతులు కోత పనులు చేపట్టారు. ప్రస్తుతం కూలీల కొరతను అధిగమించడానికి రైతులు యంత్రాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఎకరానికి యంత్ర యజమానులు రూ.2000 చొప్పున తీసుకుంటున్నారు. ముధోల్, తానూర్, కుభీ,ర్ బాసర మండలాల్లో రైతులు దాదాపు 80% విస్తీర్ణంలో సోయా పంటను సాగు చేశారు. మిగతా మండలాల్లో వరి తర్వాత అధిక విస్తీర్ణంలో సోయా పంటను రైతులు సాగుచేసి కోత పనులు చేపట్టారు. ఆకాశం కొద్దిగా మేఘావృతం కావడంతో రైతులు సాధ్యమైనంత త్వరగా సోయా కోత పనులను పూర్తి చేసుకోవాలని భావిస్తున్నారు.

## పీఏసీఎస్ సిఇవో శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలి

### సొసైటీ చైర్మన్ చీమలపాటి రవీందర్



జనగామ జిల్లా,రఘునాథపల్లి, అక్టోబరు 20,(వాయిస్ టుడే). సొసైటీ (సిఇవో) వంగ శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవడంలో సంబంధిత అధికారులు పూర్తిగా విఫలమయ్యారని సొసైటీ చైర్మన్ చీమలపాటి రవిందర్ జీ ఆవేదన వ్యక్తం చేశారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ మూడు ధర్మతో కలిసి శుక్రవారం మండలంలోని కంచనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యనిర్వహణ అధికారి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ చీమలపాటి రవిందర్ మాట్లాడుతూ.. పిఏసీఎస్ సిఇవో వంగ శ్రీనివాస్ పలు అవకతవకలకు పాల్పడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తుండడంతో పీఏసీఎస్ పాలకవర్గం సిఇవోను విధుల నుండి తప్పించాలని ఏకగ్రీవ తీర్మానం చేసి విధుల నుండి తప్పించి తాత్కలిక సిఇవోను ఏర్పాటు చేశామని తెలిపారు. పీఏసీఎస్ కు సంబంధించిన రూ. 10 లక్షలను తన సొంత ఖర్చులకు వినియోగించుకోని ఇప్పటి వరకు సొసైటీ ఖాతాలో జమ చేయలేదని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చనిపోయిన రైతుల పేరుమీద పంట రుణాలు తీసుకుంటూ పలు ఆ క్రమాలకు పాల్పడుతున్నప్పటికి డిసిసిబి మేనేజర్తో పాటు సంబందిత అధికారులు అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోకవడం విడ్డూరంగా ఉందన్నారు. సిఇవో ఆక్రమాలలో అధికారులకు సైతం వాటా ఉండి ఉంటుందన్న అనుమానాలను రైత వ్యక్తం చేస్తున్నారని అన్నారు. సంబంధిత అధికారులు ఆక్రమాలకు పాల్పడిన సిఇవో శ్రీనివాస్పై చర్యలు తీసుకోకుంటే లను ఏకం చేసి అందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.



## ఆసిఫ్ నగర్‌లో సద్దుల బతుకమ్మ వేడుకలు

కరీంనగర్, అక్టోబర్ 20 (వాయిస్ టుడే): రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలకు భిన్నంగా కరీంనగర్ జిల్లాలోని ఆసిఫ్ నగర్ గ్రామంలో ఏడు రోజులకే సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకోవడం ఆనాది నుంచి ఆనవాయితీ. శుక్రవారం సద్దుల బతుకమ్మ పండుగ వైభవంగా జరిగింది. బతుకమ్మ సంబరాల్లో ఎంపిపి పిల్లి శ్రీలత మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరిలో 14వ వార్డులో దుర్గామాత అమ్మవారి పూజల్లో పాల్గొన్న ఆ వార్డు కౌన్సిలర్ గుండెగల అంజమ్మ ఎల్లయ్య

భువనగిరి:- భువనగిరి పట్టణంలో 14వ వార్డులో దుర్గామాత అమ్మవారి పూజలు శుక్రవారం రోజు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ గుండెగల్ల అంజమ్మ ఎల్లయ్య లు పాల్గొని దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గుండె గళ్ళ అంజమ్మ ఎల్లయ్య లు మాట్లాడుతూ తాను కౌన్సిలర్ గా ఉన్నన్ని రోజుల నుండి గత కొన్ని సంవత్సరాలుగా అమ్మవారికి నవరాత్రి పూజలు నిర్వహిస్తున్నామని అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నామన్నారు. అదే సంప్రదాయాన్ని కంటిన్యూషన్ గా కొనసాగిస్తున్నమన్నారు. గత సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా వర్షాలు బాగా కురిసి పసిడి పంటలతో రాష్ట్రం తులతూగాలని వారు కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 14 వ వార్డు కాలనీ వాసులు, ఆయా ప్రాంతాల ప్రజలు పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు.



వాయిస్ టుడే అక్టోబర్ :20 ) లోటస్ పాండ్ లోని నకిరేకల్ MLA అభ్యర్థి గా వైస్సార్ తెలంగాణా పార్టీ పేద ప్రజల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, వైస్సార్ ఆశయ సాధయ సాధకుడు అలుపెరుగనిపోరాటయోధుడు మా అన్న పోకల అశోక్ కుమార్ వైస్సార్ తెలంగాణా పార్టీ రాష్ట్ర అధికారప్రతినిధి తెలంగాణా దిక్చుసి అధికార ప్రతినిధి పిట్టా రాంరెడ్డి అన్నయ్యకి దరఖాస్తు ఫామ్ అందచేయడం జరిగింది కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడు దామోదర్,చిట్యాల మండల పార్టీ పల్లె రాజేందర్ గౌడ్, రామన్నపేట మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పిల్లి నాగయ్య. రాష్ట్ర నాయకులు మహేష్ అన్న తదితరులు ఉన్నారు.

## బతుకమ్మ సంబరాల్లో పాలుపంచుకున్న జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా

భద్రాద్రి కొత్తగూడెం (వాయిస్ టుడే20): శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. అన్ని శాఖలలో పనిచేయుచున్న మహిళా ఉద్యోగులు రంగు రంగు పూలతో తయారు చేసిన బతుకమ్మలతో పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మ ఆడారు. అందరికి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అందరూ సంతోషంగా, ఆనందంగా ఉండాలని దుర్గమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎపుడు ఉద్యోగ విధుల్లో బిజీగా ఉండే ఉద్యోగులు ఎంతో ఉల్లాసంగా బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు. ఈ వేడుకల్లో జడ్పి సీఈఓ విద్యాలత, సంక్షేమ అధికారి విజేత, వైద్యాధికారి డా శిరీష, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, బిసి సంక్షేమ అధికారి ఇందిర తదితర అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా చూడాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 20 :రాజన్న సిరిసిల్ల జిల్లాలో ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, సజావుగా ధాన్యం సేకరణ పూర్తి చేసేలా చూడాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు.

శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్ తో కలిసి ధాన్యం కొనుగోలుపై సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 258 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 3 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. 87 లక్షల గన్నీ బ్యాగుల అవసరం ఉంటుందని అన్నారు. 6 వేల 634 టార్పాలిన్లు, 632 పాడీ క్లీనర్ లు, 620 తేమ కొలిచే మెషీన్ లు, 816 ఎలక్ట్రానిక్ తూకం మెషీన్ లు అందుబాటులో ఉన్నాయని వివరించారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటిస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, బాగా ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకురావాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులు తమ వెంట వ్యవసాయ విస్తరణ అధికారులచే ధ్రువీకరణ పత్రం, ఆధార్, బ్యాంకు పాస్ బుక్కు, పట్టా పాసు పుస్తకం జిరాక్స్ ప్రతులను వెంట తేవాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని వాహనాల్లో లోడ్ చేయించి రైస్ మిల్లులకు తరలించాలని, సరిపడా వాహనాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ సమీక్షలో జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, పౌర సరఫరాల మేనేజర్ జితేంద్ర ప్రసాద్, డీఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి బుద్ధనాయుడు, ఆర్డీఓ కొండల్ రావు, పాల్గొన్నారు.



## ఘనంగా మహా చండీయాగం

### ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు

ముస్తాబాద్ అక్టోబర్ వాయిస్ టుడే ప్రతినిధి: రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో శరన్నవరాత్రుల ఉత్సవంలో దుర్గామాత కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి మహచండీ హెూమం,అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో గ్రామస్తులు తదితరులు.పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## దుర్గామాత పూజలలో పాల్గొన్న ఏఎంసివైస్ చైర్మన్

ముస్తాబాద్ అక్టోబర్ .20 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మోహినికుంట గ్రామంలో దుర్గామాత శరన్నవరాత్రోత్సవములో భాగంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొని దుర్గామాత ఆశీర్వాదం తీసుకున్న ప్యాక్స్ వైస్ చైర్మన్ మెరుగు రాజేశం గౌడ్ దంపతులు. ఈ పూజా కార్యక్రమాలలో ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కల్వకుంట్ల శ్రీనివాస్ రావు దంపతులు పాల్గొన్నారు.

## ఈవిఎంల మొదటి రాండమైజేషన్ పూర్తి



వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 20:త్వరలో జరిగే శాసన సభ ఎన్నికలకు సంబంధించి మొదటి రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి అయినదని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. శుక్రవారం ఐ డి ఓ సి వీడియో ఎన్ ఐ సి హాల్ నందు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిదుల సమక్షంలో ఎన్నికలకు సంబంధించిన స్ట్రాంగు రూమ్ నందు ఉనటువంటి కంట్రోల్ యూనిట్లు, బ్యాలట్ యూనిట్లు , వివి ప్యాట్ల రాండమైజేషన్ మొదటి రాండమైజేషన్ నిర్వహించారు. ప్రక్రియ పూర్తి చేసి స్క్రీన్ ద్వారా చూపించారు. వారి సమక్షంలో మొదటి రాండమైజేషన్ ప్రక్రియ ప్రక్రియ పూర్తి చేసిన వేములవాడ , సిరిసిల్ల నియోజక వర్గాలకు కేటాయించిన కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్ ల జాబితా రాజకీయ పార్టీ ప్రతినిధులకు అందజేశారు. కేంద్ర ఎన్నికల మార్గదర్శకాలు, నిబంధనలను అనుసరిస్తూ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్, ఆర్డీఓ లు ఆనంద్ కుమార్, మధు సూదన్, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైశ్య సేవా కేంద్రం అధ్యక్షుడిగా సురేష్



కరీంనగర్ అక్టోబర్ 20(వాయిస్ టుడే) కరీంనగర్ లోని వైశ్యసేవా కేంద్రానికి అధ్యక్షునిగా చిదురు సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం నగరంలోని 33వ డివిజన్ క్యాంపు కార్యాలయంలో మేయర్ యాదగిరి సునీల్ రావుని చిదుర సురేష్ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా చిదుర సురేష్ ను మేయర్ శాలువాతో సత్కరించి, స్వీట్ తినిపించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ది విద్యాసాగర్ తదితరులున్నారు.



# హస్తంతోనే అభివృద్ధి

**గోరంటాల నుండి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు**

**తిరుపతి రెడ్డి, అనిల్ గౌడ్ అస్లాం ఆధ్వర్యంలో 100 మంది చేరిక**

**సిరిసిల్ల నియోజకవర్గంలో రోజురోజుకు కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో మాజీ సర్పంచ్ కొమిరిశెట్టి తిరుపతి, బొల్గాం అనిల్ గౌడ్, అస్లాం ఆధ్వర్యంలో కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో పెద్ద ఎత్తున సుమారు100 మంది యువకులు వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేకే మాట్లాడుతూ తెలంగాణ వస్తే నీళ్లు, నిధులు, నియామకాలు వస్తాయని అనుకుంటే ఈ బీఆర్ఎస్ ప్రభుత్వంలో నీళ్లు, నిధులు, నియామకాల జాడలేదని అన్నారు.తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో ప్రజలను దోపిడీ చేసింది తప్ప ప్రజలకు న్యాయం చేసింది లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన మేనిఫెస్టోను బిఆర్ఎస్ కొట్టిందని ఆరోపించారు. ఎంతోమంది విద్యార్థుల ప్రాణ త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ ఇప్పుడు బందీ అయిపోయిందని, ఉద్యోగం నోటిఫికేషన్లు ఇయ్యకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. తల్లి సోనియా గాంధీ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైనదని ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తేవడానికి కృషి చేయాలని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ,రెండు లక్షల ఉద్యోగాల భర్తీ చేపడతామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పే మాటలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని, ఎన్నికలు తగిన గుణపాఠం తప్పదని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రతి ఒక్క పేదవారికి న్యాయం చేస్తామని ఈ సందర్భంగా కేకే తెలిపారు. పార్టీలో చేరినవారిలో భాష వేణి పవన్, సాయి, గాదం సాయి, మంత్రి నవీన్, శివ సాయి, వినయ్, ఎండి గౌస్, ఎండి అమీర్ పాషా, దినేష్, ఆనంద్ సాయి, బందెల రాజు, బందెల అనిల్, ఆరేళ్ల సందీప్, బన్నీ, వేణు, ప్రణీత్, ఎం.శివ బుచ్చ గారి పవన్, రాకేష్ రెడ్డి, బుసపురం లక్ష్మణ్, పలువురు టిఆర్ఎస్ కార్యకర్తలు కట్కూరి దేవయ్య, కొమిరిశెట్టి రామచంద్రం, కొమిరిశెట్టి రవి, బొల్గము చిన్న రాజ గౌడ్, కోటగిరి పోచ గౌడ్, పిట్ల నరేందర్, గాదం చిన్న రాజయ్య, గొల్లపల్లి రాజయ్య, గొల్లపల్లి రాములు, బందెల పరుశరాములు, బత్తిని మురళి, కొమ్మనపల్లి నందం, వెన్ను కృష్ణ, దండవేని నర్సయ్య, మంత్రి యాదగిరి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో గంభీరావుపేట మండల అధ్యక్షుడు హమీద్, గ్రామ అధ్యక్షులు బుచ్చ గారి అంజా గౌడ్, జిల్లా కార్యదర్శి మూల రాంచంద్రారెడ్డి, గోరంటాల మాజీ సర్పంచ్ కోమిరిశెట్టి తిరుపతి, ఎల్లారెడ్డిపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సయ్య, గంభీరావుపేట బీసీ సెల్ అధ్యక్షుడు గుర్రం రాజు, సీనియర్ నాయకులు పోతు దేవయ్య, రఘువీర ప్రసాద్, అస్లాం, అరుణ్ గౌడ్, బోలుగం శ్రీనివాస్ గౌడ్, నాగరాజు, అంజిరెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం మొదటి స్థాయి ర్యాండమైజేషన్ ప్రారంభం

**జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ బి.గోపి**

కరీంనగర్ అక్టోబర్ 20(వాయిస్ టుడే)జిల్లాలో 1338 పోలింగ్ కేంద్రాల కోసం మొదటి దశ ర్యాండమైజేషను చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ బి.గోపి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో ఆన్లైన్ ద్వారా మొదటి దశ ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ బి.గోపి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని 1338 పోలింగ్ కేంద్రాలలో జరగనున్న ఎన్నికలకు 2674 బ్యాలెట్ యూనిట్లు, 2089 కంట్రోల్ యూనిట్లు, 2054 వీవీ పాట్ లను సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. నియోజక వర్గాల వారిగా కరీంనగర్ 390, చొప్పదండి 327, మానకొండూర్ 316, హుజురాబాద్ 305 పోలింగ్ కేంద్రాలకు ఈవీఎం, సీయూ, వీవీపాట్ లను అందించడానికి జిల్లా ఎన్నికల అధికారి ద్వారా వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో ఆన్లైన్ ద్వారా మొదటి దశ ర్యాండమైజేషన్ ను నిర్వహించడం జరిగిందని, దీని ఆధారంగా శనివారం ఉదయం అన్ని రాజకీయ పార్టీల సమక్షంలో జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్ తెరిచి అక్కడి నుంచి ఈవీఎం, సీయూ, వీవీ పాట్ లను హుజురాబాద్ నియోజక వర్గంలోని జూనియర్ కళాశాల, చొప్పదండి, కరీంనగర్ లకు చెందినవి ఎస్సారార్ కళాశాల, మానకొండూర్ నియోజక వర్గానికి చెందినవి ఉజ్వల పార్క్ వద్ద గల పాలిటెక్నిక్ కళాశాలల్లో ఏర్పాటు చేసుకున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు తరలించి భద్రపరచడం జరుగుతుందని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పటిష్టమైన భద్రతను, సీసీ టీవీ కెమెరాలు తదితర ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, 2వ ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని అబ్జర్వర్ల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం రాజకీయ పార్టీల ఎన్నికల ఖర్చు, రిజిష్టర్ల నిర్వహణ సక్రమంగా జరిగేలా చూసుకోవాలని ఎన్నికల అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీ సుబ్బరాయుడు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, ఇన్చార్జి డీఆర్ పవన్ కుమార్, బీఎస్పీ ప్రతినిధి గాలి అనిల్ కుమార్, బీజేపీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, సీపీఐ(ఎం) వాసుదేవ రెడ్డి, కాంగ్రెస్ ప్రతినిధి మోహన్, ఎంఐఎం బర్కత్ అలీ, బీఆర్ఎస్ ప్రతినిధి శ్రీనివాస్, టీడీపీ ప్రతినిధి ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి మా నాన్నను గెలిపించి.. అసెంబ్లీకి పంపించండి

## భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కూతురు పైళ్ళ మన్విత రెడ్డి



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– భువనగిరి నియోజకవర్గంలో గత రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి భువనగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించి, ప్రజాభిమానం పొందిన మా నాన్న పైళ్ల శేఖర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కూతురు పైళ్ళ మన్విత రెడ్డి ఓటర్లను కోరారు. భువనగిరి పట్టణంలో ఎమ్మెల్యే కూతురు పైళ్ల మన్విత రెడ్డి, టిఆర్ఎస్ మాజీ పట్టణ అధ్యక్షుడు గోమారి సుధాకర్ రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భువనగిరి పట్టణంలో పాల్గొన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా భువనగిరి పట్టణంలోని ఆయా కాలనీలో పెద్ద ఎత్తున ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే గంజ్ ప్రాంతంలో కాలనీలో ఆయా ప్రాంతాలలో పాల్గొని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పైల్ల మన్విత రెడ్డి మాట్లాడుతూ మా నాన్న భువనగిరి ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు గెలిచి భువనగిరిని ఎంతో అభివృద్ధి చేసి,ఆదర్శవంత నియోజకవర్గంగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు అందజేశారని, అదే క్రమంలో భువనగిరి నియోజకవర్గాన్ని కూడా ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో భాగంగా నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు,వృద్ధులకు, విడోలకు పెన్షన్లు,కళ్యాణ్ లక్ష్మి,షాదీ ముబారక్,గృహలక్ష్మి, రైతుబంధులాంటి పథకాలను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. గత దశాబ్ద కాలంగా మా నాన్నను భువనగిరి ఎమ్మెల్యేగా గెలిపించడంతో భువనగిరి నియోజకవర్గంలో గ్రామ గ్రామాన తిరిగి ప్రజా సంక్షేమ పథకాలు అన్నీ కూడా ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేశారన్నారు. ఈసారి కూడా మా నాన్నను అత్యధిక మెజార్టీతో శాసనసభ్యుడుగా మూడోసారి గెలిపించి తెలంగాణ ఉద్యమ నేత,ఉద్యమ రథసారథి, తెలంగాణ మహాత్ముడు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు కానుకగా ఇవ్వాలని ఓటర్లను పైల్ల మన్విత రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## దుర్గాదేవి మండపాలను సందర్శించిన కొత్త జయపాల్ రెడ్డి

కరీంనగర్ అక్టోబర్ 20(వాయిస్ టుడే)కరీంనగర్ లో పలు దుర్గ మాత మండపాలను కాంగ్రెస్ నాయకులు కొత్త జయపాల్ రెడ్డి సందర్శించారు. గాంధీ రోడ్ లోని ఉత్సవ కమిటీ, అరుంధతి నగర్ లోని జైహింద్ యూత్, అంబేద్కర్ నగర్ వాటర్ ట్యాంక్ సమీపంలోని దుర్గ యూత్, అంబేద్కర్ నగర్ హనుమాన్ టెంపుల్ వద్ద శివాజీ నగర్ యూత్, రేకుర్తిలోని ధర్మపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గ మాత మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల నిర్వాహకులు, మహిళలు, యువకులు, కాలనీ వాసులు కొత్త జయపాల్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం మండపాలల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాల వద్ద ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ ముచ్చటించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రేకుర్తి ధర్మపురి కాలనీలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో కొత్త జయపాల్ రెడ్డి పాల్గొన్నారు.



## ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

### -తంగళ్లపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు.

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 20:రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో శుక్రవారం తాడూరు చౌరస్తా వద్ద ఎస్ఐ వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కలిసి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.అనంతరం ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అనధికారికంగా సరైన ఆధారం లేకుండా నగదు, విలువైన వస్తువులను ఎవరు కూడా తీసుకుపోవద్దని, వాహనాలు తనిఖీలు చేపట్టినప్పుడు అధికారులకు ప్రజలు సహకరించాలని ఎస్ఐ కోరారు. ఇట్టి వాహనాల తనిఖీకి ప్రతి ఒక్కరు సహకరించాలని లేనియెడల చట్టపరమైన కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇట్టి తనిఖీలో కానిస్టేబులు, హెూంగార్డ్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ పాలనలోనే పేదలకు న్యాయం

### కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థి పామెన భీం భారత్



చేవెళ్ల...అక్టోబర్ 20( వాయిస్ టుడే ) ఇందిరమ్మ రాజ్యంతోనే పేదలకు తగిన న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభారత్ అన్నారు. ఆయనకు టికెట్ వచ్చిన సందర్భంగా శుక్రవారం శంకర్‌పల్లి మున్సిపాల్టీ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం హైదరాబాద్ రోడ్డులోని ఎస్ఎం గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో భీమ్ భరత్ మాట్లాడుతూ దేశంలో, బీజేపీ అధికారంలో ఉండి ప్రజలను కులాలమతాలుగా విభజించి పాలిస్తుందని, ఆ పార్టీ పాలనకు చరమగీతం పాడాలన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అంతమొందించాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమౌతుందన్నారు. కేసీఆర్ కుటుంబ పాలనను అంతమొందించాలన్నారు. సీఎం కెసిఆర్, ఎమ్మెల్యే యాదయ్య కుటుంబాలకే పదవులున్నాయని, వారిని వచ్చే ఎన్నికల్లో గద్దె దింపాలని, సామాన్యులు కూడా రాజకీయ పదవులు అనుభవించాలన్నారు. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ లతో పేదలకు తగిన న్యాయం జరుగుతుందన్నారు. చిన్న శంకర్‌పల్లి, చందిప్ప, రామంతపూర్, మహారాజ్ పేట్, కొత్తపల్లి, ప్రొద్దుటూరు, మహాలింగాపురం, గాజులగూడ గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ భీమ్ భరత్ పార్టీ కండువా మెడలో వేసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఉదయ్ మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఎజాస్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రశాంత్ కుమార్, నాయకులు కృష్ణారెడ్డి, మిర్యాల రామకృష్ణ, బల్వంత్ రెడ్డి, మునిసిపల్ మైనార్టీ అధ్యక్షుడు సర్తాజ్, నసీరుద్దీన్ పాల్గొన్నారు.



## అమరవీరుల దినోత్సవ వారోత్సవాలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 20 (వాయిస్ టుడే): అమరవీరుల దినోత్సవం, వారోత్సవాల సందర్భంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగినది అని జిల్లా ఎస్పీ శ్రీమతి సింధు శర్మ ఐపీఎస్ తెలిపినారు. జిల్లా రెడ్ క్రాస్ వారి సమన్వయంతో ఇట్టి రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగినది. ముందుగా జిల్లా ఎస్పీ రక్తదానం చేయగా కామారెడ్డి సబ్ డివిజనల్ పోలీస్ అధికారి, మిగతా అధికారులు సిబ్బంది ప్రజలు రక్తదానం చేయడం జరిగినది. ఇలా 63 మంది రక్తదానం చేసినారు. ఇలా రక్తదాన శిబిరాలు నిర్వహించి దాన్ని ముందస్తుగా భద్రపరచడం వలన అత్యవసర సమయాల్లో, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తాన్ని అందించే అవకాశం దొరుకుతుందని జిల్లా ఎస్పీ తెలిపినారు.

## ఆందోల్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి ఎవరు

### బాలయ్య నా.. బాబు మోహన?

### నిరాశ చెందుతున్న భాజపా నాయకులు





పుల్కల్: ఆందోల్ నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థి నీ ఇప్పటివరకు ఆ పార్టీ ప్రకటించకపోవడంతో ఇక్కడి భాజపా నాయకులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు ఒకవైపు మాజీ జడ్పీ చైర్మన్ లోకల్ అభ్యర్థి అయిన కాజులూరు బాలయ్య తనకే అధిష్టానం టికెట్ కేటాయిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు మరోవైపు మాజీ మంత్రి బాబు మోహన్ ఆందోల్ నియోజకవర్గం నుండి తమకే బిజెపి టికెట్ వస్తుందని ప్రకటించడంతో ఇప్పటివరకు బిజెపి ఆందోల్ నియోజకవర్గం నుండి భాజపా తరపున అభ్యర్థిని ఖరారు చేయకపోవడంతో ఇక్కడున్న భాజపా నాయకులు కార్యకర్తలు తీవ్ర నిరాశకు గురవుతున్నారు తమ అభ్యర్థి బాలయ్య నా బాబు మోహన అనే కోణంలో భాజపా నాయకులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు ఇప్పటికే ఇరు పార్టీల నాయకులు ప్రచారం ప్రారంభించినప్పటికీ కేవలం బిజెపి అభ్యర్థి మాత్రం ఇంతవరకు ప్రచారం ప్రారంభించకపోవడంతో కార్యకర్తలు నిరుత్సాహానికి గురవుతున్నారు ఇప్పటికైనా అధిష్టానం వెంటనే బిజెపి అభ్యర్థిని ప్రకటించాలని పలు గ్రామాల భాజపా నాయకులు కోరుతున్నారు ఏమాత్రం ఆలస్యం జరిగిన అట్టి కార్యకర్తలు వేరే పార్టీలలో చేరేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు కావున వెంటనే అధిష్టానం గుర్తించి వెంటనే బిజెపి ఆందోల్ నియోజకవర్గం అభ్యర్థిని ప్రకటించి ఎన్నికల ప్రచారం నిర్వహించాలని పలు గ్రామాల భాజపా నాయకులు కోరుతున్నారు



## గడప గడపకు వెళ్లి ఓటర్లను కలిసిన వినోద్ కుమార్

### బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరిన రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్

### బోయినపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన వినోద్ కుమార్

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 20: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొండయ్య, ఎంపీపీ వేణుగోపాల్, సెస్ డైరెక్టర్ సుధాకర్, ప్యాక్స్ చైర్మన్ సురేందర్ , పార్టీ సీనియర్ నాయకులు జోగినపల్లి రవీందర్ రావు, ప్రేమ్ సాగర్ రావు, లచ్చిరెడ్డి, స్థానిక సర్పంచ్ లతాశ్రీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా స్థానిక నాయకులతో కలిసి వినోద్ కుమార్ బోయినపల్లి మండల కేంద్రంలో గడపగడపకు వెళ్లి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వినోద్ కుమార్ ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీల నాయకులు చేసే మోసపూరిత మాటలను నమ్మవద్దని, చేతల ప్రభుత్వమైన బీ ఆర్ ఎస్ పార్టీని మరోసారి ఆదరించాలని వినోద్ కుమార్ ప్రజలను కోరారు.

## జైలు వార్డెన్‌గా ఉద్యోగం సాధించిన యాదవ్ ముద్దుబిడ్డ

### యోగరాజ్ యాదవ్‌ను సన్మానించిన శ్రీకృష్ణ యాదవ యూత్ సభ్యులు



వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 20: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్ నగర్ గ్రామానికి చెందిన మానుక యోగరాజు ఇటీవల వెలువడిన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో జైలు వార్డెన్ గా ప్రభుత్వ ఉద్యోగం సాధించిన సందర్భంగా యోగరాజు యాదవ్ ను అభినందిస్తూ శ్రీకృష్ణ యాదవ యూత్ సభ్యులు అందరూ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా యాదవ సంఘం యూత్ సభ్యులు మాట్లాడుతూ యాదవ యువతి,యువకులు యోగరాజును ఆదర్శంగా తీసుకొని పట్టుదలతో చదువుకొని ఉద్యోగాలు సాధించి కన్న తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు తీసుకురావాల్సిందిగా తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ్ యూత్ నాయకులు చిర్రం నాగరాజు యాదవ్, బొల్లు గంగయ్య యాదవ్, బొల్లు పరశురాములు యాదవ్, వట్టెల మినేష్ యాదవ్, మానుక జలంధర్ యాదవ్, వట్టెల సురేష్ యాదవ్, బొల్లు రాజు యాదవ్,బొల్లు రవి యాదవ్, వట్టెల మధు యాదవ్, చేగంటి అనిల్ యాదవ్, కుడుకుల ప్రవీణ్ యాదవ్ , చేగంటి రాకేష్ యాదవ్, వట్టెల ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లగిశెట్టి శ్రీనివాస్

గంభీరావుపేట అక్టోబర్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మున్నూరు కాపు భవనంలో శ్రీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కొలువుదీరిన అమ్మవారిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లగిశెట్టి శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పంటలు పండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. ఇది ఇలా ఉండగా శనివారం రోజు ఉదయము ఆదర్శ మున్నూరు కాపు సంఘం యందు అమ్మవారి సన్నిధిలో పదకొండు గంటలకు హెూమం నిర్వహించడం జరుగుతుందని మేకార్తి శ్రీనివాస్ తెలిపారు.మున్నూరు కాపు మహిళలు,సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లగిశెట్టి శ్రీనివాస్ తో పాటు శీలం రాజు, మేకర్తి శ్రీనివాస్, గంభీరావుపేట మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కూర కవితా సురేష్ మాజీ ఎంపీటీసీ చిట్టెంపల్లి రాజు, సర్వోత్తమ్ మేకర్తి భాస్కర్ ,సంతు తదితరులు పాల్గొన్నారు.



## తంగళ్ళపల్లి మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 20 : రాజన్న సిరిసిల్ల జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తంగళ్లపల్లి మండలం ముదిరాజ్ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడు గా జంగపెల్లి చంద్రశేఖర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షులు గా వంకాయల భాస్కర్, గౌరవ అధ్యక్షులు గా దేవుని నర్సయ్య, ప్రధాన కార్యదర్శి కూనవేణి పర్శరాము ముదిరాజ్ లను జిల్లా సంక్షేమ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రానవేణి లక్ష్మణ్ మాట్లాడుతూ జిల్లాలో ముదిరాజ్ ఐక్యత మొదలైందని అన్నారు. మొన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభకు కోడి అంతయ్య జిల్లా ముదిరాజ్ లు మద్దతు తెలుపుతున్నారని ఓ తీర్మానం కాపీని కేసీఆర్ కు అందిచడాన్ని జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. జిల్లా నుండి బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి మద్దతు తెలియజేయలేదని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ కి మా ఓట్లు కావాలే గాని మేము అక్కర లేదని పార్టీ పై మండిపడ్డారు. 13 మండలాల జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షులతో మాట్లాడిన తర్వాతనే మా భవిష్యత్తు కార్యాచరణ మద్దత్తు ను ప్రకటిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.



## బీజేవైఎం మండల అధ్యక్షుడిగా బండారి మహేష్

### నియామక పత్రాన్ని అందించిన బిజెపి మండల అధ్యక్షులుదేవేందర్ రెడ్డి

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 20: రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు గునుగుల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనత యువ మోర్చా మండల అధ్యక్షుడు గా బండారి మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ కు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి లు లకావత్ తిరుపతి, పోతారం నరేష్, ఓబిసిమోర్చా అధ్యక్షులు అంబవేని తిరుపతి, దిశ కమిటీ మెంబర్ బట్టు పీర్యా , ఎస్టీ మోర్చా అధ్యక్షులు మాలోతు ప్రకాష్, శక్తి కేంద్రం ఇంచార్జ్ భూక్య రమేష్, బానోత్ శ్రీనివాస్, భూత్ అధ్యక్షులు లింబాద్రి, సుమన్, జెజ్జార చెంద్రశేఖర్, విరవేనిమహేష్ , రాజేందర్, వినోద్, కళ్యాణ్, తదితరులు నాయకులు పాల్గొన్నారు.



## 17వ పోలీస్ బెటాలియన్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

### రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో సంబరాలు

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 20: రాజన్న సిరిసిల్ల జిల్లా సర్దాపూర్ 17వ పోలీస్ బెటాలియన్ లో ఘనంగాబతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బెటాలియన్ మహిళ అధికారులు, పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. బెటాలియన్ మహిళా ఉద్యోగులు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చగా, పలువురు సంతోషంగా బతుకమ్మ పాటలు పడుతూ, చిన్నారులు, మహిళలు బతుకమ్మ పాటలకు నృత్యాలు చేస్తూ బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. అనంతరం బెటాలియన్ లో ఏర్పాటు చేసిన బతుకమ్మ ఘాట్ వద్ద బతుకమ్మ నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 17వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ యస్.శ్రీనివాస రావు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంప్రదాయాలను, ఆచారాలను, పద్ధతులను, సంస్కృతులను చాటి చెప్పే ప్రాచీన పండుగ బతుకమ్మ పండుగ అని "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో" అంటూ చిన్నా పెద్ద అనే బేధం లేకుండా అందరూ కలసి ఆనందంతో చేసుకొనే తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ పండుగ అని తెలిపారు. ఈ బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కమాండెంట్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ లు ఎ.జయ ప్రకాశ్ నారాయణ, యమ్.పార్థసారథి రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి.శైలజ ,అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## గెలుపే లక్ష్యంగా ఆలేరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునిత మహేందర్ రెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- రాజపేట గెలుపే లక్ష్యంగా ఆలేరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునిత మహేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం రాజపేట మండలం బసంతాపురం, నెమిల,బూరుగుపల్లి గ్రామాలలో నిర్వహించారు.

బీఆర్ఎస్ ప్రచారానికి ప్రజలు నీరాజనం పడుతుండగా ర్యాలీలతో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. స్వచ్ఛందంగా తరలివస్తున్న మహిళలు,యువతీయువకులు, పార్టీ శ్రేణులు 'జై తెలంగాణ, జైజై కేసీఆర్,కారు గుర్తుకే మన ఓటు' అంటూ పల్లెలు ప్రతిధ్వనించేలా నినాదాలు చేస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలే ప్రచార అస్త్రాలుగా బీఆర్ఎస్ ముందుకు సాగుతున్నారు. సబ్బండ వర్ణాల సంక్షేమమే లక్ష్యంగా రూపొందించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను గడపగడపకూ వెళ్లి వివరిస్తున్నారు. పింఛన్లు రూ.6016లకు పెంపు, ఆరోగ్య రక్ష రూ.15 లక్షలకు పెంపు, రైతుబంధు సాయం రూ.16 వేలు, రూ.400లకే వంట గ్యాస్ సిలిండర్ వంటి మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు అర్థమయ్యేలా తెలియజేస్తున్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్,బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతుండడంతో మరింత బలం, బలగం పెరుగుతున్నది.


## గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాల కార్యక్రమము చేపట్టిన పందిరి నాగిరెడ్డి



కోదాడ ,అక్టోబర్20 (వాయిస్ టుడే ప్రతినిధి): పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాల కార్యక్రమం లో భాగంగా మోతె మండలం రావిపహాడ్ గ్రామంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాల కార్యక్రమం నిర్వహించి వారు ఆరోగ్యంగా ఉంటూ పిల్లా పాపలతో నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో ఉండాలని వారిని ఆశీర్వదించిన పందిరి ఫౌండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి

## తాడ్వాయి గ్రామంలో ఘనంగా బోనాల పండుగ

మునగాల అక్టోబర్ 20 (వాయిస్ టుడే )మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో కనక దుర్గామ్మతల్లి జాతర ఘనంగా నిర్వహించారు.అనంతరం అమ్మ వారి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో మాజీ సర్పంచ్ గోపిని రామిరెడ్డి ఇంటి వద్ద నుండి ప్రహబండ్లుతో గ్రామ ప్రజల తో ఊరేగింపుగా డప్పు సప్పులు డీజే పాటలతో మహిళలు చప్పట్లతో ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లొడంగి సంజీవ్, మాజీ జడ్పిటిసి సభ్యులు కొల ఉపేందర్ రావు,గోపిని రామిరెడ్డి (జూనియర్) కొల ఆంజనేయులు, యల్లారెడ్డి, మాతంగి వెంకన్న, జిల్లేపల్లి శోభన్, ఆంజనేయులు,దేశగాని యాదగిరి,వంశీ, సోమపంగు గోపి,ఆలీ.మన్మదుడు,కోట వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రకాశం స్టేడియం నందు వైభవముగా సింగరేణి బతుకమ్మ సంబురాలు

(భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో వాయిస్ టుడే20)

సింగరేణి కాలరీస్ కార్పోరేట్ ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యం లో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ఈ రోజు ప్రకాశం స్టేడియం నందు వైభవముగా సింగరేణి బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. ఈ కార్యక్రమములో సింగరేణి సేవా సమితి సభ్యులు మరియు మహిళలు బతుకమ్మ ఆటాపాటలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా డైరక్టర్ ఆపరేషన్స్ ఎన్ వి కే శ్రీనివాస్ , డైరక్టర్ పి %ఁ% మరియు వారి సతీమణి కల్యాణి శ్రీనివాస్, జి వేంకటేశ్వర రెడ్డి, వారి సతీమణి సునితా వెంకటేశ్వర రెడ్డి, జిఎం కే.బసవయ్య గారు మరియు అంజలీ వేంకటేశ్వర రావు గార్లు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు అపురూపంగా జరుపుకునే గొప్ప వేడుక బతుకమ్మ అని, మన సంస్కృతికి ఇది దర్పణంగా నిలుస్తుందని అన్నారు. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ వేడుకల్లో ఒక్కొక్క రోజుకి ఒక్కొక్క పేరుతో ముద్దుగా పిలుచుకుంటారని, ఈ రోజు బతుకమ్మను వేపకాయల బతుకమ్మ అంటారని, ఆఖరున సద్దుల బతుకమ్మ తో ఈ సందోహం పూర్తవుతుందని అన్నారు. చోళుల కాలం అంతకు పూర్వం నుండి కూడా బతుకమ్మ ప్రస్తావన కనిపిస్తుందని, అంతేకాక అనేక జానపద కథల్లో కూడా రకరకాలుగా బతుకమ్మ ప్రాశస్త్యం తెలుస్తుందని తెలిపారు. అదే చారిత్రక నేపథ్యం, సాంస్కృతిక వైవిధ్యం ని ప్రతిబింబించేలా కంపెనీలో కూడా ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నామని తెలిపి బతుకమ్మ సంబురాలను ప్రారంభిస్తున్నట్లు లాంఛనంగా ప్రకటించారు.

మహిళలు గౌరమ్మను పూజిస్తూ ప్రకృతి విపత్తుల నుంచి అందరినీ కాపాడాలని ఆకాంక్షిస్తూ గౌరీ దేవికి పూజలు చేస్తారన్నారు. ప్రకృతి లో లభించే పూలను పూజిస్తూ ఆరాధించే ఏకైక పండుగ ఇదేనని అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి ఈ బతుకమ్మ సంబురాలలో పాల్గొన్న మహిళలు తెచ్చిన బతుకమ్మలలో న్యాయ నిర్ణేతలు ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు పాల్గొన్న అందరికీ ప్రోత్యహక బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమములో జిఎం (సెక్యూరిటీ) బిఆర్. దీక్షితులు, జిఎం ఈఈ %ఁ% సీఎస్ అర్ కవిత నాయుడు, ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, డీజిఎం(ఈ %ఁ% ఎం) రాజీవ్ కుమార్, డీజీఎం పర్సనల్ వేణుగోపాల రావు, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, డివై.పిఎం లు సుశీల్ కుమార్, కే.శివ కుమార్, నాగేశ్వర రావు, జికే.కిరణ్ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, అధికారులు, సేవా సెక్రటరీ మునీల, సెక్యూరిటీ సిబ్బంది, కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.



## బోధన్ నియోజకవర్గ శాసనసభ బరిలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి

వాయిస్ టుడే, బోధన్ టౌన్ శుక్రవారం రాబోయే శాసనసభ ఎన్నికల్లో బోధన్ నియోజకవర్గం నుండి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి (సింహం గుర్తు) బరిలో ఉండబోతున్నారని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి రాజుగౌడ్ తెలిపారు. శుక్రవారం స్థానిక నియోజకవర్గ కేంద్రంలోని పిఆర్టియు భవన్లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ బోధన్ నియోజకవర్గ స్థాయి సమావేశం నియోజకవర్గ ఇన్చార్జి నాగరాజు అధ్యక్షతన జరిగింది.

ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గొల్లపల్లి రాజుగౌడ్ మాట్లాడుతూ గత 30 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ,10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రెండు కూడా వారి హయాంలో బోధన్ నియోజకవర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదని, మరో మారు ఇవే పార్టీలు నేడు అసెంబ్లీ ఎన్నికలు రాగానే మళ్లీ కొత్త బిచ్చగాడు పొద్దెరగడు అన్నట్టు ప్రజలను ప్రసన్నం చేసుకోవడానికి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటన చేస్తూ, అధికారంలోకొస్తే మేము అది చేస్తం ఇది చేస్తామని ఊదరగొడుతూ మరోమారు ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకునే కార్యక్రమాన్ని ఈ రెండు పార్టీలు చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు.

నియోజకవర్గ ప్రజలు అనేక ఏళ్లుగా నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరిపించి, ఫ్యాక్టరీని పునరుద్ధరించాలని ఉద్యమిస్తున్న దాన్ని పట్టించుకోని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఏం మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారని ఆయన ఎదవ చేశారు. కోట్లాది రూపాయలు విలువ చేసే నిజాం షుగర్ ఫ్యాక్టరీ భూములను అన్యాక్రాంతం అవుతున్న, పట్టించుకోకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల నోట్లో మట్టి కొట్టిందని ఆయన మండిపడ్డారు. కాబట్టి ఈ రెండు ప్రధాన పార్టీలకు బోధన్ నియోజకవర్గంలో ఓట్ల అడిగే నైతిక అర్హత లేదని, సంప్రదాయ పార్టీలను బోధన్ నియోజకవర్గంలో ప్రజలు తమ ఓటుతో పాతరేసి, నూతన రాజకీయలకు నాంది పలకడానికి ఈసారి బోధన్ నియోజకవర్గ ప్రజలు ఆల్ ఇండియా ఫార్వర్డ్ అభ్యర్థిని బలపరిచి రాబోవు శాసనసభ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో అభ్యర్థిని గెలిపించాలని ఆయన కోరారు.

## మునగాలలో ఘనంగా కనకదుర్గమ్మ పండుగ

### - ప్రభ బండ్లతో భారీ ఊరేగింపు



మునగాల, అక్టోబర్ 20(వాయిస్ టుడే )మండల కేంద్రంలో కనకదుర్గమ్మ తల్లి బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. గత గురువారం నుండి శుక్రవారం వరకు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మునగాల గ్రామంలో కనకదుర్గమ్మ అమ్మవారు ఉత్సవ విగ్రహం గురువారం సాయంత్రం గుడి నుండి బయలుదేరి మునగాల గ్రామంలోని పురవీధులలో తిరుగుతూ భక్తులకు దర్శన మిచ్చింది .గామంలోని మహిళలు వారికి నీళ్ల ఆరబోసి, పూలు అలహారాలు అమ్మవారికి సమర్పించి వారి కోరికలు తీర్చాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 60 ప్రభ బండ్లతో ఊరేగింపు చేశారు. శుక్రవారం రోజున మహిళలు బోనాలతో చెట్ల క్రిందకు వెళ్లి అక్కడే వంటా వార్పు ముగించుకొని ఆటాపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతకాయల ఉపేందర్, ఎంపిటిసిలు కల్పన శ్రీనివాస్, రజితా జానకిరెడ్డి, రెడ్డి నగర్ పెద్దలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ముల్కనూర్‌లో దుర్గ మాతను దర్శించుకున్న MLA సతీషకుమార్ ..



హనుమకొండ / భీమదేవరపల్లి , అక్టోబర్ 20 ( వాయిస్ టుడే ప్రతినిధి ) హనుమకొండ జిల్లా : భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలోని శుక్రవారం నాడు లక్ష్మి మాత దేవి అవుతారం ఇవ్వడంతో అమ్మవారికి ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. లక్ష్మీదేవి అవతారం కావున స్వాములు, అమ్మవారికి పూలదండలతో భజన కీర్తనలతో భక్తి పాటలతో మంగళ హారతులోతో పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గత పది సంవత్సరాల నుండి గల్లి వాసులంతా నవదుర్గ సేవ సమితి ప్రతి సంవత్సరం దుర్గామాత నవరాత్రులతొ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తు వస్తున్నామని పేర్కొన్నారు.దుర్గ మాతను %మీూా% సతీష్ కుమార్ అమ్మ వారిని దర్శంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంనికి యూవ నాయకుడు వోడితల ఇంద్రనీల్, బీ ఆర్ ఎస్ మండల ప్రెసిడెంట్ మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ రమేష్, మరియు స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సునామీలో బీఆర్ఎస్ గల్లంతే...!

### ఉమ్మడి జిల్లాలోని పది స్థానాల్లో గెలుపు మాదే

### జిల్లా మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరు సరికాదు

### పాలేరు నియోజకవర్గ క్యాంపు కార్యాలయ ప్రారంభోత్సవంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి

ఖమ్మం రూరల్ : ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాల సునామీలో బీఆర్ఎస్ గల్లంతు కాబోతోందని పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని సాయి గణేష్ నగర్ రోడ్ నంబర్ - 8లో ఏర్పాటు చేసిన తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గ క్యాంపు కార్యాలయాన్ని శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సారథ్యంలో పాలేరు, ఖమ్మం నియోజకవర్గాలతో పాటు మిగిలిన ఎనిమిది నియోజకవర్గాల్లో విజయం సాధిస్తామని తెలిపారు. అన్ని నియోజకవర్గాల్లో స్థానిక నాయకత్వాన్ని సమన్వయం చేసుకుని ప్రచారం చేస్తారని తెలిపారు. మొత్తం పది స్థానాల్లోనూ హస్తం హవానే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక జిల్లా మంత్రి తీవ్ర వ్యాఖ్యలకు తెగబడుతున్నారని విమర్శించారు. బందిపోట్లు అనే పదజాలాన్ని ఉపయోగిస్తున్నారని, పట్టపగలు ప్రజల సమక్షంలో చేరికలు జరుగుతుంటే ఆయన అలా ఎలా మాట్లాడతారని ప్రశ్నించారు. అహంకార తీరును తట్టుకోలేకనే రఘునాథపాలెం ఎంపీపీ భూక్య గౌరీ కాంగ్రెస్ గూటికి చేరారని, మరింత మంది జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు రాబోతున్నారని అన్నారు. ఆ పార్టీ ఎమ్మెల్యేల తీరు కూడా సరిగా లేదని విమర్శించారు. ప్రజలు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్రనాయకులు, జిల్లా నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు, ఇతర ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిపిఎంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించాం

### విలేకర్ల సమావేశంలో డబ్బికార్ మల్లేష్




మిర్యాలగూడ, అక్టోబర్ 20(వాయిస్ టుడే ప్రతినిధి): సిపిఎం పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల కొందరు పనిగట్టుకుని సిపిఎం పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆ పద్ధతిని మానుకోవాలని సూచించారు. సిపిఎం కు టికెట్ కేటాయించవద్దని చెప్పే హక్కు మీకు ఎవరు ఇచ్చారని తెలిపారు. సిపిఎం కు టికెట్ ఇచ్చే విషయంపై మా పార్టీ రాష్ట్ర కమిటీ చూసుకుంటుందని మా పార్టీకి టికెట్ ఇవ్వద్దని చెప్పడం సరైనది కాదన్నారు. పైగా సిపిఎం కు అవమానపరిచే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని వెంటనే మానుకోవాలని హెచ్చరించారు. మీ పార్టీ టికెట్టు అడుక్కోవాలంటే మీరు ఎక్కడైనా ధర్నా చేసుకోవచ్చని, ఎవరికైనా టికెట్ ఇవ్వాలని సూచించుకోవచ్చని, మీ టికెట్ కోసం మీ అధిష్టానం వద్ద ఏమైనా చేసుకోవచ్చని హితువు పలికారు. కానీ సిపిఎంకు టికెట్ ఇవ్వద్దని చెప్పడం సరైనది కాదన్నారు. దేశంలో రాష్ట్రంలో బిజెపి బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని లక్ష్యంతో ఇండియా కుటమిలో చేరామని, అధికారంలోకి రావాలని కాంగ్రెస్ కోరుకుంటుందని అందులో భాగంగానే దేశంలో రాష్ట్రంలో కలిసి పనిచేయాలని పార్టీలు నిర్ణయించుకున్నాయని తెలిపారు. పొత్తుల వల్ల రాష్ట్రంలో 40 నుంచి 50 స్థానాల్లో కాంగ్రెస్ కు కలిసి వస్తుందని, ఆ స్థానాల్లో సిపిఎంకు గెలుపు ఓటమిలు నిర్ణయించే స్థాయి ఉందన్నారు. సిపిఎం కు రెండు మూడు చోట్ల కాంగ్రెస్ సహకరిస్తే తప్పేమిటని చెప్పారు. పార్టీలు కలిసి పని చేయాలనుకున్నప్పుడు టికెట్ ఎవరికి వచ్చిన ఒకరికి ఒకరు సహకరించుకోవాలని సూచించారు. సిపిఎం పై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు రవి నాయక్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్, జిల్లా కమిటీ సభ్యులు బావండ్ల పాండు, పాదురి శశిధర్ రెడ్డి, పాదిల శ్రీనివాస్, రెవిడాల బిక్షం, వెంకట్రెడ్డి, వెంకటయ్య, ఎల్లయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.